నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిర్మల్

సోమవారం 20 నవంబర్ 2023 | MONDAY, NOVEMBER 20, 2023 | NIRMAL | పేజీలు PAGES : 8


**కాంగ్రెసోళ్లు కర్షకులపై కుట్రలు** చేస్తూనే ఉన్నరు. మరో పిడుగు వేయడానికి మన ముందుకొస్తున్నరు. రైతన్నలపై ఆర్థిక భారం మోపడానికి రెడీ అవుతున్నరు. టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డేమో వ్యవసాయానికి మూడు గంటల కరెంటే సాలంటడు. మరో కాంగ్రెస్ నాయకుడేమో బాయిలకాడ 3, 5 హెచ్‌పీకి బదులు 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని అంటున్నడు. హస్తం పార్టీలో ఎవరికీ తోచిన విధంగా వారు మాట్లాడుతున్నరు. అసలు వీరిలో ఎవరైనా ఎవుసం చేసినోడు ఉంటే అవగాహన ఉండేది. అందరూ అవగాహన రాహిత్యంతో ఇష్టం వచ్చినట్లు మైకుల ముందు మొత్తుకుంటున్నరు. అని రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నరు. టెన్ హెచ్‌పీ మోటర్లు పెడితే రెండు పంటలకు వచ్చే నీరు ఒక్క పంటకే సరిపోతుందని, రెండో పంటకు నీరెక్కడి నుంచి తెస్తారని ప్రశ్నిస్తున్నరు. భూగర్భ జలాలు ఎండిపోతే తాగు, సాగు నీరుకు కష్టమవుతోందని మండిపడుతున్నరు. ఇగ, కాంగ్రెస్ పాలనొస్తే మళ్లీ బొంబాయి, సూరత్, గల్ఫ్ బాట పట్టాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నరు. 10 హెచ్‌పీ మోటర్లు వద్దే వద్దు.. తెలంగాణ సర్కారు ఇస్తున్న 24 గంటల కరెంటే ముద్దని తెగేసి చెప్తున్నరు. రైతులతోపాటు మోటర్ మెకానిక్‌లు, విద్యుత్ అధికారులు, భూగర్భ జలాల నిపుణులు 10 హెచ్‌పీ మోటర్లను వ్యతిరేకిస్తున్నరు.

- మంచిర్యాల, నవంబర్ 19(నమస్తే తెలంగాణ ప్రతినిధి)



## ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోతాయ్..

రైతులు 3 హెచ్‌పీ, 5 హెచ్‌పీ మోటర్ల సాయంతో పంటలకు నీరందిస్తరు. త్రీఫేజ్ కరెంటు సరఫరాకు అధికారులు 25 కేవీ, 63 కేవీ, 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశారు. 63 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా 5 హెచ్‌పీ మోటర్లను ఏకకాలంలో నడిపి పంటలకు నీరందించవచ్చు. 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా పన్నెండు 5 హెచ్‌పీ మోటర్లు నడిపించే అవకాశం ఉంది. ఇంతకు మించి ఎక్కువ మోటర్లు పెడితే ట్రాన్స్‌ఫార్మర్‌పై ఓవర్‌లోడ్ పడి కాలిపోతాయి. రైతులు 5 హెచ్‌పీ ద్వారా వంద పైపులు వేసి పదెకరాలకు నీరు ఎంతసేపైనా అందించవచ్చు. 5 హెచ్‌పీ మోటర్లు మాత్రమే సరిపోతాయి. 10 హెచ్‌పీ మోటర్ల వినియోగం సాధ్యం కాదు. వీటిని రైతులు ఎక్కడా వినియోగించడం లేదు. 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ మీద కేవలం నాలుగు మోటర్లు మాత్రమే నడుస్తాయి. విద్యుత్ వినియోగం అధికంగా ఉండడంతో ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతాయి. బావులు, బోర్లలో నీరు ఇంకిపోతోంది. 10 హెచ్‌పీ మోటర్ల వినియోగం ఆచరణలో సాధ్యం కాదు.

- రామయ్య, మోటర్ మెకానిక్, ఆదిలాబాద్

.. వివరాలు 2లో




## టెన్ హెచ్‌పీ మోటర్లతో న(క)ష్టాలు..

కాంగ్రెస్.. వ్యవసాయానికి మూడు గంటలే కరెంటి స్తామంటోంది. ఆ విద్యుత్‌కు 10 హెచ్‌పీ మోటరు వాడాలని చెబుతోంది. ఈ మోటరు కొనాలంటే ప్రతి రైతు రూ.50 వేలు వెచ్చించాలి. దీనికి అధిక కరెంటు అవసరం. లోడ్ అధికమై పంపిణీకి ఇబ్బంది అవుతది. ఫలితంగా పంటలు ఎండిపోతయి. క్రమంగా భూముల ధరలు తగ్గుతయి. లక్షలు పలికే భూములను అడ్డికి పావుసేరు అమ్ముకోవాల్సి వస్తోంది. అనంతరం రైతులు కూలీలుగా మారుతరు.

# రైతు నెత్తిన 10 హెచ్‌పీ పిడుగు

**పెద్ద మోటర్లు పెట్టి ఆర్థిక భారం మోపేందుకు కాంగ్రెస్ కుట్ర**

● మూడు గంటలు వద్దు.. 24 గంటల ఉచిత కరెంటే ముద్దంటున్న రైతులు ● ఎద్దు, ఎవుసం తెలువనోళ్లు ఆగం చేయాలని చూస్తున్నరని ఆగ్రహం ● భూగర్భ జలాలు అడుగంటి.. భూమి తడవడం కష్టమవుతోందని ఆవేదన



నిర్మల్ అర్బన్ : పట్టణంలో ప్రచారం చేస్తున్న మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి



భీంపూర్ : గుంజాల హనుమాన్ మందిరంలో పూజలు చేస్తున్న బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్

# వాడవాడలా బీఆర్ఎస్ జెండలే..

..8లో

- ఎటు చూసినా గులాబీమయం
- విస్తృతంగా పర్యటిస్తున్న అభ్యర్థులు, కుటుంబ సభ్యులు
- కారు గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి
- చేరికలతో పెరుగుతున్న మద్దతు

**ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో** బీఆర్ఎస్ ప్రచారం అలుపెరగకుండా సాగుతున్నది. అభ్యర్థులు జోగు రామన్న, అనిల్ జాదవ్, అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, విఠల్‌రెడ్డి, జాన్సన్ నాయక్‌తో పాటు శ్రేణులు.. కుటుంబ సభ్యులు జెండాలు చేతబూని విస్తృతంగా పర్యటిస్తుండగా, వాడలన్నీ గులాబీమయమవు తున్నాయి. ఇంటింటికీ వెళ్లి అభివృద్ధితో పాటు మ్యానిఫెస్టో గురించి వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తుండగా, అనూహ్య స్పందన వస్తున్నది. మరోసారి సంక్షేమ సర్కారుకే జై కొడుతామంటూ స్పష్టం చేస్తున్నారు. ఇక ఆయా పార్టీల నుంచి వలసలు కొనసాగుతుండగా, రోజు రోజుకూ కారుకు మద్దతు పెరుగుతున్నది.



కుంటాల : ఓలాలో విఠల్ రెడ్డి రోడ్‌షోలో కార్యకర్తల ఉత్సాహం



ఆదిలాబాద్ రూరల్ : రోడ్ షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగు రామన్న